Digital, tmedia.net.in

# టీ-మీడియా

TMEDIA నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి... 11వ వార్షికోత్సవం 2016 - 2026 మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

tmedia.net.in సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

మంగళవారం 25/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి కన్నుమూత



**టి మీడియా, ఆగస్టు 24 , హైదరాబాద్ బ్యూరో :**
సి పిఎం సీనియర్ నాయకుడు, రైతు సంఘం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి(88) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. ఉదయం ఎంబీ భవన్‌కు ఆయన పార్థివ దేహాన్ని తరలించనున్నారు. అక్కడ అభిమానుల సందర్శనార్థం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఉంచనున్నారు.మల్లారెడ్డి స్వస్థలం వరంగల్ జిల్లా నర్సంపేట. ఆయన కొన్ని దశాబ్దాలుగా రైతు సమస్యలపై పోరాడుతున్నారు. అఖిల భారత కిసాన్ సభ

# దివ్యాంగులకు కొనసాగించొచ్చు




### ⏭ కల్యాణ లక్ష్మీ పథకాల స్టేపై స్వల్ప ఊరట

**టి మీడియా, ఆగస్టు 24 , హైదరాబాద్ బ్యూరో :**
కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్?గోపాల్ దాఖలు చేసిన పిటిషన్ పై జస్టిస్ ఎన్.విశ్రవణ్?కుమార్ మరోసారి విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా ప్రభుత్వానికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. దివ్యాంగ యువతులకు ఈ పథకాల కింద పెళ్లి కానుకగా ఇచ్చే డబ్బులను కొనసాగించొచ్చని హైకోర్టు పేర్కొంది. మరోవైపు ఈ పథకాలపై సింగిల్ జడ్జి స్టే విధించడపై ప్రభుత్వం అప్పీలుకు వెళ్లింది. బాల్య వివాహాలను అరికట్టి నిరుపేద యువతులకు పెళ్లికానుకగా డబ్బులు ఇచ్చే పథకాలపై స్టే విధించడాన్ని ప్రభుత్వం సవాల్ చేసింది. దీనివల్ల నిరుపేద యువతులకు అన్యాయం జరుగుతోందంటూ అప్పీలులో పేర్కొంది. ఈ అప్పీలు పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది.అసలైన లబ్ధిదారులకు నష్టం : అంతకుముందు ఈ పథకాలపై మరోసారి విచారణ జరిగింది. దివ్యాంగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన చట్టం (మిగతా 2లో)

# అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్ర

### ⏭ అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడంపై రేవంత్

**టి మీడియా, ఆగస్టు 24 , హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్రలు చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంపై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. కేంద్రం తనను అడ్డుకున్నా, తన లక్ష్యాన్ని మాత్రం అడ్డుకోలేరని అన్నారు. డిసెంబర్?లో ఫ్యూచర్? సిటీలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్?లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తామన్నారు. తన విదేశీ పర్యటనలో ఎలాంటి గోప్యతా లేదని, మొత్తం షెడ్యూల్?ను విదేశాంగశాఖ ముందుంచామన్నారు. లండన్? పర్యటన ముగించుకుని హైదరాబాద్? చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్రం, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

4 కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం తెలంగాణ ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడమనేది 4 కోట్ల ప్రజలకు జరిగిన అవమానమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని అడ్డుకోవడం అంటే అభివృద్ధిని అడ్డుకోవడమేనన్నారు. ప్రధాని మోదీ ఇప్పటికే ఎన్నో దేశాల్లో పర్యటించారని, ఆయన సొంత రాష్ట్ర సీఎం కూడా ఎన్నో దేశాల్లో పర్యటించారన్నారని రేవంత్ రెడ్డి అన్నారు.




గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి తమకు ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. హైదరాబాద్ ఫ్యూచర్?సిటీలో పెట్టుబడులకు ఎన్నో సంస్థలు ఆసక్తి చూపించాయని వివరించారు. మన యూనివర్సిటీలతో ఒప్పందానికి విదేశీ వర్సిటీలు ఆసక్తి చూపాయన్నారు. ప్రఖ్యాత వర్సిటీలతో ఎంవోయూలు చేసుకునేందుకే తాను అమెరికా పర్యటన తలపెట్టినట్లుగా వివరించారు. విదేశీ వర్సిటీలు మన వద్దకు వస్తే, మన విద్యార్థులు అక్కడికి వెళ్లాల్సిన అవసరం ఉండదని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

గుజరాత్?కు బ్రాండ్ అంబాసిడర్?లా ప్రధాని మోదీ గుజరాత్?కు బ్రాండ్ అంబాసిడర్?లా వ్యవహరిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. భారత్?కు వచ్చే పెట్టుబడులన్నీ గుజరాత్? రాష్ట్రానికే రావాలని చూస్తున్నారన్నారని ఆరోపించారు. తన పర్యటనను అడ్డుకోవడం గురించి పార్లమెంటులో లేవనెత్తుతామన్నారు. యూకే, యూఎస్? పర్యటనకు ఒకే తరహా వివరాలిచ్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. లండన్? పర్యటనకు అనుమతి ఇచ్చి, అమెరికా పర్యటనను మాత్రం ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. రాజకీయ కారణంతోనే అనుమతి ఇవ్వటం లేదని విదేశాంగశాఖ బదులిచ్చిందన్నారు. అసలు రాజకీయ కారణం అంటే ఏమిటి? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. (మిగతా 2లో)

# ఆసుపత్రిలో మంటలు

### ⏭ ముగ్గురు నవజాత శిశువులు మృతి

**టి మీడియా, ఆగస్టు 24 ,ఢిల్లీ బ్యూరో :**
ప్రభుత్వ ఆసుపత్రిలో మంటలు చెలరేగడంతో ఐసీయూలో ఉన్న ముగ్గురు నవజాత శిశువులు మృతిచెందారు. ఈ ఘటన మహారాష్ట్రలో సోమవారం తెల్లవారుజామున జరిగింది. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఆసుపత్రికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అమరావతి జిల్లాలోని మహిళా జనరల్ ఆసుపత్రిలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. ఆసుపత్రిలోని మూడో అంతస్తులో తెల్లవారుజామున ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అక్కడే ఉన్న ఆసుపత్రి సిబ్బంది మంటలను ఆర్పడానికి తీవ్రంగా ప్రయత్నించారు. అయినప్పటికీ క్షణాల్లోనే మంటలు తీవ్ర రూపం దాల్చాయి.

వెంటనే నర్సులు, ఇతర ఆస్పత్రి సిబ్బంది కలిసి నవజాత శిశువుల సంరక్షణ విభాగం(ఎన్?ఐసీయూ) లోని 30 మంది పసికందులను బయటకు తీసుకొచ్చారు. అయితే అప్పటికే దట్టమైన పొగ అలముకోవడంతో మిగిలిన వారిని బయటకు తీసుకొచ్చేందుకు ఆలస్యమైంది. ఈ క్రమంలోనే ముగ్గురు నవజాత శిశువులు మృతిచెందారు. వెంటిలేటర్ పేలి మంటలు చెలరేగినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఘటన జరిగిన సమయంలో మొత్తం తొమ్మిది మంది శిశువులు అత్యవసర చికిత్సా



విభాగంలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి అమరావతి పోలీసు కమిషనర్? స్పందించారు.

'బాధిత కుటుంబాలకు మంత్రి భరోసా'

మరోవైపు, ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి చంద్రశేఖర్? బావన్?కులే స్పందించారు. మరణాల పట్ల తాను తీవ్రంగా కలత చెందానని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అవసరమైన సహాయాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు. అలాగే, ఈ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. గాయపడిన వారికి అవసరమైన అన్ని రకాల వైద్య సహాయ సహకారాలు అందుతున్నాయని చెప్పారు. పరిస్థితిని అధికార యంత్రాంగం నిశితంగా పర్యవేక్షిస్తోందని పేర్కొన్నారు.

**విచారణ అనంతరం అసలు విషయం వెలుగులోకి**

ఇదిలా ఉండగా, అమరావతి కాంగ్రెస్ ఎమ్మెల్యే సుల్భా సంజయ్ ఖోడ్కే మాట్లాడారు."ఇది నిజంగా ఒక విషాదకరమైన ఘటన. ఐసీయూ మొత్తం తొమ్మిది మంది రోగులు ఉండగా, వారిలో ముగ్గురు మరణించారు. అయినప్పటికీ, సిబ్బంది శిశువులందరినీ సురక్షితంగా తరలించి, ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగలిగారు. ఏదేమైనా, ఇది ఒక విషాదకరమైన ఘటన. అమరావతిలోని ఈ కొత్త ఆసుపత్రిని చాలా బాగా నిర్మించారు. ఇక్కడి మహిళా ఆసుపత్రిని చూసి మేమంతా గర్వపడేవాళ్లం. కానీ ఈరోజు ఈ ప్రమాదం జరిగింది. ఎలక్ట్రిక్ సమస్య వల్ల ఈ? ప్రమాదం జరిగి ఉండవచ్చు. అసలు ఏం జరిగిందో ఇప్పుడే కచ్చితంగా చెప్పలేం. విద్యుత్ పనులను నిత్యం పర్యవేక్షిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ, వెంటిలేటర్, విద్యుత్ వ్యవస్థకు సంబంధించిన ఈ ఘటన జరిగింది. విచారణ తర్వాతే అసలు ఏం జరిగిందనేది తెలుస్తుంది" అని తెలిపారు.

# సెప్టెంబరు 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

(మిగతా 2లో)

## కేంద్రం హామీల్ని విస్మరించిందని ఆగ్రహం



### ⏭ సెప్టెంబర్ 5న దిల్లీలో భారీ నిరసన ర్యాలీకి పిలుపు

### ⏭ కాక్రోచ్ జనతా పార్టీ మరో కీలక ప్రకటన

**టి మీడియా, ఆగస్టు 24 ,ఢిల్లీ బ్యూరో :**
కేంద్ర ప్రభుత్వం తీరుపై కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పరీక్షల్లో అవకతవకలు, నీట్ పేపర్ లీక్ అంశాలపై తమ 36 రోజుల ఆందోళనను విరమించే సమయంలో ఇచ్చిన హామీల్ని అమలు చేయట్లేదని ఆరోపించింది. ఈ క్రమంలోనే మరోసారి ఆందోళనకు సిద్ధమైంది. సెప్టెంబర్ 5న దిల్లీలో భారీ నిరసన ర్యాలీ (ప్రొటెస్ట్ మార్చ్) నిర్వహించనున్నట్లు సోమవారం రోజు ప్రకటించింది. టీచర్స్ డే (ఉపాధ్యాయుల దినోత్సవం) సందర్భంగా జరగనున్న ఈ మార్చ్ ఇండియా గేట్ నుంచి దిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు కొనసాగుతుందని సీజేపీ తెలిపింది. ప్రభుత్వం చర్చల్ని ఆలస్యం చేస్తోందని, స్పష్టమైన హామీలు ఇవ్వకుండా తప్పించుకుంటోందని ఆరోపించింది. కేంద్రం ఇస్తామని చెప్పిన లిఖితపూర్వక హామీ కూడా ఇప్పటికీ అందలేదని, తమ సహనాన్ని బలహీనతగా భావించొద్దని సీజేపీ ఈ సందర్భంగా హెచ్చరించింది.ఈ ర్యాలీకి ఆందోళన సమయంలో ప్రాణాలు కోల్పోయిన నీట్ అభ్యర్థుల కుటుంబాలు ముందుండనున్నాయని సీజేపీ వెల్లడించింది. నీట్ పరీక్ష రద్దు, అనంతరం నిర్వహించిన రీ–ఎగ్జామ్ పరిణామాల నేపథ్యంలో కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వారి కుటుంబాలతో పాటు జులైలో జరిగిన ఆందోళనల సమయంలో పోలీసుల దాడికి గురైన విద్యార్థులు, యువత ముందు వరుసలో నాయకత్వం వహిస్తారని పేర్కొంది. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు, యువత ఈ శాంతియుత ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చింది. సీజేపీ నేషనల్ వర్కింగ్ కమిటీ సోమవారం నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వంతో చర్చల అనంతరం జులై 25న సీజేపీ ఆందోళనలు విరమించగా, సరిగ్గా నెల రోజుల తర్వాత ఇప్పుడు మళ్లీ నిరసనలకు పిలుపునివ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.

అప్పుడు అంగీకరించి ఇప్పుడు జాప్యం

ఆత్మహత్య చేసుకున్న నీట్ అభ్యర్థుల కుటుంబాలకు పరిహారం అందించడం, ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులు, నిరసనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకోవడం సహా పలు డిమాండ్లపై చర్చల్లో భాగంగా గతంలో ప్రభుత్వం అంగీకరించినట్లు సీజేపీ ప్రతినిధులు తెలిపారు. ఇంకా దేశంలో పరీక్షల సంస్కరణలకు సంబంధించిన విస్తృత అంశాలపై మరిన్ని చర్చలు జరపడానికి కూడా ఇరు పక్షాలు అంగీకరించాయి. సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా జులై 25న కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఆందోళన విరమణను ప్రకటించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్ని నిర్ణీత గడువులోగా అమలు చేస్తుందనే నమ్మకంతో (మిగతా 2లో)

# దివ్యాంగులకు కొనసాగించొచ్చు

(మొదటి పేజీ తరువాయి)
కింద ఈ పథకాలను అందిస్తున్నామని ప్రభుత్వం పేర్కొనడంతో ఈ మేరకు మినహాయింపునిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా వాటిపై యథాతథంగా స్టే కొనసాగనుంది. సంక్షేమ పథకాల కోసం ప్రజాధనం ఇష్టారీతిన ఖర్చు చేయడం వల్ల అసలైన లబ్ధిదారులు చాలా మంది నష్టపోతున్నారంటూ గత విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది.కౌంటర్?కు మరికొంత గడువు కావాలి : పలు అభివృద్ధి పనుల్లో భూమి కోల్పోయిన బాధితులకు డబ్బులు ఇవ్వకపోవడంతో వాళ్లు కోర్టులను ఆశ్రయిస్తున్నారని, ఉచితాలకు డబ్బులన్నీ మళ్లించడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్న న్యాయస్థానం భూపరిహారం చెల్లింపులకు సంబంధించిన పూర్తి వివరాలను అఫిడవిట్?లో దాఖలు చేయాలని గత విచారణ సందర్భంగా ఏఏజీని హైకోర్టు ఆదేశించింది. భూపరిహానికి సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి మరికొంత గడువు కావాలని ఏఏజీ హైకోర్టును కోరారు.యాచిస్తున్న చిన్నారులకు సేవ చేయొచ్చు కదా? : భూపరిహారానికి సంబంధించి మరో రెండు ఇంప్లీడ్ పిటీషన్లు దాఖలయ్యాయి. భూపరిహారం అందలేదని ఓ వ్యక్తి పిటిషన్ దాఖలు చేశాడు. చెక్కులు పంపిణీ చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ మరో ఎమ్మెల్యే కూడా పిటిషన్ వేశాడు. సంక్షేమ పథకాలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే ఏ చట్టం కింద పంపిణీ చేస్తాడని హైకోర్టు ప్రశ్నించింది.

ఇలా పంపిణీ చేయడమే రాజకీయాలకు కారణమవుతోందన్నారు.ప్రజాప్రతినిధులు సేవ చేయాలనుకుంటే ఎంతో మంది నిరుపేద మహిళలున్నారని, సిగ్నళ్ల వద్ద చాలా మంది చిన్నారులు యాచిస్తున్నారని వాళ్లకు ఆధార్ కార్డులు కూడా లేవని ధర్మాసనం ప్రస్తావించింది. భూపరిహారంపై కౌంటర్ దాఖలు చేయాలని ఏఏజీని ఆదేశిస్తూ తదుపరి విచారణను హైకోర్టు 2 వారాలకు వాయిదా వేసింది.

# అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్ర

(మొదటి పేజీ తరువాయి)
తాను తెలంగాణ సీఎం, కాంగ్రెస్? ముఖ్యమంత్రిని కావటమే రాజకీయ కారణమా అని ప్రశ్నించారు.

**కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారు**

కేంద్రంలో ఉన్న కొందరు బీజేపీ నేతలు తన అధికార పర్యటనపై అవాస్తవాలు చెప్పి కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. విదేశీ పర్యటనకు దరఖాస్తు చేసినప్పుడు అన్ని విషయాలు స్పష్టంగా పేర్కొన్నామన్నారు. అమెరికాలో ప్రఖ్యాత వర్సిటీలు, పెట్టుబడిదారులను కలుస్తామని చెప్పామన్నారు. రాజకీయ కారణాల వల్ల అనుమతి నిరాకరిస్తున్నామని విదేశాంగ శాఖ బదులిచ్చిందని తెలిపారు.

# కేంద్రం హామీల్ని విస్మరించిందని ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)
ఆందోళనను ముగిస్తున్నట్లు అప్పట్లో వారు తెలిపారు. అయితే తర్వాత కేంద్రం ఇచ్చిన హామీల అమలులో జాప్యం చేస్తోందని సీజేపీ వరుసగా ఆరోపిస్తూ వచ్చింది.ముఖ్యంగా నిరసనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్లను ఉపసంహరించుకోవడం, వారిపై భవిష్యత్తులోనూ చర్యలు తీసుకోకుండా రక్షణ కల్పించాలన్న అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొంది. ఈ వివాదం సుప్రీంకోర్టు వరకు కూడా వెళ్లింది. ఆగస్ట్ 18న కేంద్రం విద్యార్థులు, నిరసనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్లను రద్దు చేసే ప్రక్రియకు సహకరించట్లేదని ఆరోపించింది. జులై 25న ఇచ్చిన హామీలపై స్పష్టమైన పురోగతి కనిపించకపోతే దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళన చేపట్టే అవకాశం ఉందని అప్పుడే హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా మరోసారి నిరసన చేయనున్నట్లు ప్రకటించింది.

# ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

**⏭ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**టీ మీడియా, ఆగస్టు 24 , ఖమ్మం:**
జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా అనామలీస్ మరియు నోమ్యాపింగ్ గా నమోదు కాబడిన ఓటర్లకు నోటీసులు ఇవ్వనున్నారని, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 65,276, పాలేరు నియోజకవర్గ పరిధిలో 40698, మధిర నియోజకవర్గ పరిధిలో 27834, వైరా నియోజకవర్గ పరిధిలో 22,101,సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 20226 జిల్లా మొత్తంలో 1,76,135 మంది ఓటర్లకు నోటీసులు ఇవ్వనున్నారని.అర్హత గల ప్రతి పౌరునికి వోటు హక్కు కల్పించాలని కావున ఈ తరుణంలో బూత్ లెవెల్ ఏజెంట్లు బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి నోటీస్ పై వోటర్లకు అహగాహన కల్పించాలని కోరారు. అదే విధంగా ఇటీవల టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మండల , పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను బూత్ లెవెల్ సూపర్ వైజర్ గా నియమించటం జరిగిందని, బూత్ లెవెల్ సూపర్ వైజర్ లు మండలంలోని అన్ని బూత్ లను పరిశీలించాలని, బూత్ లెవెల్ ఏజెంట్లకు తగు సలహా సూచనలు చేయాలని మండల, పట్టణ అధ్యక్షులను పత్రికాముఖంగా కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.అదే విధంగ 27 న జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ –2026) ప్రక్రియలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నారని కావున టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ల ఆదేశానుసారం బూత్ లెవెల్ సూపర్ వైజర్



లు,బూత్ లెవెల్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు ఈ కార్యక్రమం అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని అందరు పాల్గొని అర్హత గల ప్రతి పౌరుని ఓటు జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని పత్రికాముఖంగా కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

# సెప్టెంబరు 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**⏭ సీఎం రేవంత్**

**టి మీడియా, ఆగస్టు 24 , హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు తేదీ దాదాపుగా ఖరారయ్యింది. సెప్టెంబర్ 7నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుబాటులో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. కొండా సురేఖ అంశం పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని, ఇకపై ఎవరూ ఆ అంశాన్ని మాట్లాడొద్దని సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. భూసేకరణను నిర్లక్ష్యం చేస్తే ప్రాజెక్టులు ఎప్పటికీ పూర్తికావన్నారు. భూసేకరణ, ఆర్? అండ్ ఆర్ నిధులను వెంటనే



మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్క నాయకుడూ నియోజక వర్గ అభివృద్ధిపై దృష్టిసారించాలని ఆయన ఆదేశించారు.

# ప్రభుత్వ ఆస్తులు రిజిస్ట్రేషన్ సాధ్యం కాదు




**⏭ మంత్రి పొంగులేటి**

**టీ మీడియా, ఆగస్టు 24 , హైదరాబాద్ బ్యూరో :**
22ఏ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆగిన వాటిని 24 గంటల్లో క్లియర్ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయాలని చూస్తే సాధ్యం కాదన్నారు. మేడ్చల్?లోని భూధాన్? భూముల్లో వాటిని తిరస్కరించామని వెల్లడించారు. స్లాట్లు బుక్? చేసి రిజిస్ట్రేషన్ కాకపోతే వారంలో ఖాతాల్లో జమ చేస్తామన్నారు. ఈనెల 18 నుంచి ట్రోల్?ఫ్రీ నంబర్?కు 1162 కాల్స్ వచ్చాయని, వాటిని జిల్లాల వారిగా పంపించినట్లుగా పొంగులేటి తెలిపారు. ప్రైవేటు ఆస్తులవి కాకుండా ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రతి సోమవారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి 22ఏ జాబితాలోనివి, వివిధ ఆర్డర్లలోని ఉన్న వివరాలు అప్?లోడ్ చేస్తామన్నారు.

ప్రభుత్వ ఆస్తులు రిజిస్ట్రేషన్ సాధ్యం కాదు ప్రభుత్వ ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయాలని చూస్తే సాధ్యం కాదని వివరించారు. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో సీఎస్?7,14కు సంబంధించిన వివాదాలు ఉన్నాయని, భూములకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తుల మధ్య వివాదం ఉందన్నారు. సీఎస్? 7, 14కు సంబంధించి గతంలో రేవంత్ రెడ్డి పోరాడారని పొంగులేటి గుర్తుచేశారు. 22ఏకి సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆగిన వాటిలో 24 గంటల్లో క్లియర్ చేశామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎక్కడైనా ఒకటి రెండు ఆగిపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అధికారుల సంతకాలు పోర్జరీ చేసి రిజిస్టేషన్లు చేయాలని లేఖలు రాస్తున్నారన్నారు. నిందితులను గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆదేశించామని ఆయన వెల్లడించారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**⏭ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**టీ మీడియా, ఆగస్టు 24 , ఖమ్మం:**
ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంనూరు మండలం లింగపాలెం ఎస్సి కాలనీ వాసులు గ్రామపంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది కొత్త ఇల్లు నిర్మాణం చేపట్టుట కొరకు గ్రామ పంచాయతీ రోడ్డు ఇరువైపుల డ్రైనేజీ లను పూడ్చివేశారని, డ్రైన్ లో అక్రమంగా బోరు వేసారని, ఈ పరిస్థితులకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం వైఎస్సార్ నగర్ కాలనీ కు చెందిన కాలనీ వాసులు అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమించేందుకు ఆగస్టు 23న అర్ధరాత్రి సేవా లాల్ విగ్రహం పెట్టడం జరిగిందని, గొడవలు అయ్యే అవకాశం ఉన్నదని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ



దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు .వైరా మండలం గన్నవరం గ్రామానికి చెందిన అశోక్ తాను ఆధార్ ఆపరేటర్ సూపర్వైజర్ పరీక్షలో ఉత్తీర్ణుడై ఉన్నానని, తనకు ఆధార్ సేవలు అందించేందుకు వీలుగా అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈడీఎం కు రాస్తూ పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పనిసరిగా ట్రేడింగ్ లైసెన్స్ పొందాలి



**⏭ మిర్చి వ్యాపారులు, కోల్డ్ స్టోరేజ్ యజమానులతో సమావేశం**

**టీ మీడియా, ఆగస్టు 24 , మధిర :**
వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కోల్డ్ స్టోరేజీల యజమానులు మరియు మిర్చి వ్యాపారులతో వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర చైర్మన్ బండారు నరసింహారావులి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ పరిధిలో మిర్చి వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారులు కోల్డ్ స్టోరేజ్ యజమానులు తప్పనిసరిగా ట్రేడింగ్ లైసెన్స్ పొందాలని చైర్మన్సూచించారు. మార్కెట్ నిబంధనలకు అనుగుణంగా లైసెన్స్ పొందిన అనంతరం మాత్రమే వ్యాపార కార్యకలాపాలను నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మిర్చి వ్యాపారులు , కోల్డ్ స్టోరేజ్ యజమానులు మార్కెట్ కమిటీ సూచనలను అంగీకరించి, నిబంధనల ప్రకారం ట్రేడింగ్ లైసెన్సులు తీసుకోవడానికి సమ్మతించారు. మార్కెట్ కమిటీ పరిధిలో వ్యాపార కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించేందుకు కమిటీకి పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు.ఈ సమావేశంలో కోల్డ్ స్టోరేజ్ తనిఖీ బృందం టీమ్ లీడర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ మార్కెటింగ్ అసిస్టెంట్ శ్రీ జె. నరేందర్ , తనిఖీ బృందం సభ్యులు, మార్కెట్ కమిటీ సిబ్బంది, మిర్చి వ్యాపారులు కోల్డ్ స్టోరేజ్ యజమానులు పాల్గొన్నారు.

# చిరుతపులి చర్మం, గోర్లను విక్రయించన

**⏭ నలుగురు వ్యక్తులు అరెస్ట్**

**టీ మీడియా, ఆగస్టు 24 , భద్రాద్రి కొత్తగూడెం:**
జిల్లా, బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిరుతపులి చర్మం, గోర్లను అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న నలుగురు వ్యక్తులను బూర్గంపహాడ్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు, బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జు. నాగ బిక్షం, టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో తేది:24.08.2026 ఉదయం సమయంలో తాళ్లగొమ్మూరు గ్రామం అనిల్ అనే వ్యక్తీ ఇంటి వద్ద, ఒక చిన్న బ్యాగ్తో అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితులు గత సంవత్సరం వేసవి కాలంలో చింతూరు మండలం గమ్మలకోట గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతంలో గుంతలో పడిపోయి బయటకు రాలేని పరిస్థితిలో ఉన్న చిరుతపులిని రాళ్లు, కర్రలు తో కొట్టి మరియు భాణాలు విసిరి చంపినట్లు తెలిపారు. అనంతరం దాని చర్మం మరియు గోర్లను తొలగించి, చర్మాన్ని ఎండబెట్టి, గోర్లను భద్రపరిచి ఉంచినట్లు వెల్లడించారు.తరువాత చిరుతపులి చర్మం మరియు గోర్లను విక్రయించి డబ్బు సంపాదించాలని ప్రయత్నిస్తుండగా సారపాకకు చెందిన చల్లా అనిల్ కుమార్ అనే వ్యక్తీ భూమిని కౌలుకు తీసుకునే వ్యవసాయం



చేయుట కొరకు గమ్మలకోట గ్రామం,చింతూరు మండలం కు చెందిన కుంజా భద్రయ్య వద్దకు రాగా అతనిని సంప్రదించినట్లు తెలిపారు. అనిల్ కుమార్ కొనుగోలుదారులను సంప్రదించి విక్రయానికి సహకరిస్తానని చెప్పడంతో, కుంజ భద్రయ్య, కుంజా గంగరాజు మరియు మడవి కన్నయ్య ముగ్గురు కలిసి చిరుతపులి చర్మం మరియు గోర్లను ఒక చిన్న బ్యాగ్లో పెట్టుకుని తాళ్లగొమ్మూరులోని అనిల్ కుమార్ ఇంటికి తీసుకువచ్చారు.ఈ క్రమంలో చిరుతపులి చర్మాన్ని విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

ముద్దాయిల వివరాలు

1. చల్లా అనిల్ కుమార్ 2. కుంజ భద్రయ్య3. కుంజా గంగరాజు 4.మడవి కన్నయ్య

స్వాధీనం చేసుకున్న ప్రాపర్టీ

1. చిరుతపులి చర్మం -- 01----- ఎండిన స్థితిలో ఉన్నది.2. చిరుతపులి గోర్లు -- 13. చిన్న బ్యాగ్ -- 01 (చిరుతపులి చర్మం మరియు గోర్లను తరలించేందుకు ఉపయోగించినది.)ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్, ఎస్సైలు నాగ బిక్షం, ప్రవీణ్, సుమన్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**టీమీడియా, ఆగస్టు 24,కురవి:**
అర్హులైన లబ్ధిదారులకు. గ్రామ సర్పంచ్ జక్కుల మాధవి నాగన్న ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పార్వతి, ప్రియాంక, వార్డు సభ్యులు రమణ, రాములు, బుడిగె రమేష్, యూత్ అధ్యక్షులు తాడపైన లింగబాబు, జిన్న చింటూ, రమణయ్య, నరేష్, ఉపేందర్, రాములు, నాగన్న, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. బీఎల్వోలు సరిత, శ్రీదేవితో పాటు గ్రామస్థులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వసతిగృహ సమస్యలపై ఫిర్యాదు



**టీమీడియా ఆగస్టు 24 కురవి :**
మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతిగృహ సమస్యలపై దళిత రత్న డాక్టర్ భద్రయ్య, దళిత నాయకులు ఇరుగ వెంకన్న, సావిత్రి బాయి పూలే జాతీయ అవార్డు గ్రహీత కినెర మల్లయ్య ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు.వసతిగృహంలో భద్రత, గోప్యత, పరిశుభ్రత, ఆరోగ్యం, సరైన భోజనం, తాగునీరు, వసతులు సరిగా లేవని వారు పేర్కొన్నారు. విద్యార్థినులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే సమస్యలను పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ ని కోరారు. నూతన భవన నిర్మాణానికి చొరవ చూపాలని కోరారు.

# త్వరగా సర్వీస్ రోడ్డు, ఫ్లై ఓవర్ పనులు



## ⏭ మంత్రి కి వినతి పత్రం

**టీ మీడియా,ఆగస్టు 24 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ పరిధిలోని జాతీయ రహదారి వెంబడి పెబ్బేరు పరిధిలో సర్వీస్ రోడ్డు నిర్మాణంతో పాటు కొత్తకోట బైపాస్ వద్ద మంజూరైన ఫ్లైఓవర్ పనులను ప్రారంభించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కోరారు ఈ మేరకు మున్సిపాలిటీ పరిధిలోని పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు పెబ్బేరు బైపాస్ నుంచి ఇళ్లు ఫిషరీస్ కళాశాల మోడల్ స్కూల్ ప్రాంతీయ రవాణా కార్యాలయం (అర్ టీ వో) పాలిటెక్నిక్ కళాశాల వరకు ఎన్ హెచ్-44 వెంబడి సర్వీస్ రోడ్డు లేకపోవడంతో స్థానిక ప్రజలు విద్యార్థులు వాహనదారులు నిత్యం ప్రధాన జాతీయ రహదారిపై నుంచే వెళ్లాల్సి వస్తోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు దీనివల్ల తరచూ రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజల భద్రతకు ఇబ్బందిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే అధికారులు స్థల పరిశీలన చేపట్టి సాంకేతిక అంచనాలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు అలాగే కొత్తకోట బైపాస్ వద్ద ఇప్పటికే ఫ్లైఓవర్ నిర్మాణం మంజూరైనప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో ట్రాఫిక్ రద్దీ ప్రమాదాల తీవ్రత పెరుగుతోందని తెలిపారు ఈ పనులను ఆలస్యం చేయకుండా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఏ ఐ) అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# ఎం పి డి వో ఆఫీసులో ప్రజా వాణి

**టీ మీడియా, ఆగస్టు 24 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వచించగా ప్రజల నుండి 5 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి వాటిలో రెవిన్యూ శాఖకు 2 పంచాయతీరాజ్ కు 1 నీటి పారుదల కు 1 పోలీస్ శాఖకు 1 గా పిర్యాదులు వచ్చాయి స్థానిక ఎం పి డి వో మాట్లాడుతూ స్వీకరించిన ఫిర్యాదులు తక్షణ పరిష్కారం దిశగా అడుగులు ముందుకు వేస్తామని ప్రజలు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో తమ సమస్యలు వినిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎం పి డి వో తహసీల్దార్ సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



# సీతారామా నీళ్ల కోసం పోరాటమే శరణ్యం

⏭ సింగరేణికి చుక్కనీరు అందని పరిస్థితి

⏭ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**టీ మీడియా,ఆగస్ట్24,సింగరేణి(కారేపల్లి):**
సీతారామ ప్రాజెక్టుపై ప్రభుత్వాలు గొప్పలు చెబుతున్నప్పటికీ,ఆ ప్రాజెక్టు నుంచి సింగరేణి మండలానికి చుక్కనీరు కూడా అందని పరిస్థితి ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు.సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు సాగునీరు అందించేందుకు ప్రజలను సమీకరించి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు,బాజుమల్లాయిగూడెం మాజీ సర్పంచ్ కామ్రేడ్ కరపటి రాములు 13వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు.సింగరేణి మండలంలో వర్షాధార చెరువులు,కుంటలు,వాగులు తప్ప రైతులకు భరోసా కల్పించే శాశ్వత సాగునీటి వనరులు లేవని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం సింగరేణి మండలానికి సాగునీరు అందించే విషయంలో నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నాయని ఆరోపించారు.సీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగరేణి మండలానికి చేరాలంటే అవసరమైన ప్రాంతంలో గుట్టను తొలిచి కాలువ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో సింగరేణి మండలానికి చెందిన మధ్యతరగతి,పేద రైతుల భూములు కోల్పోయే పరిస్థితి ఉందని పేర్కొన్నారు.భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ,పునరావాస చట్టం ప్రకారం న్యాయం చేయాలని డిమాండ్ చేశారుప్రజాప్రతినిధిగా గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడని కొనియాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరిచి,వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం చేయడమే కరపటి రాములుకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ,కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కె.నరేంద్ర,పీఎన్ఎం నాయకులు కరకపల్లి రాయమల్లు,మండల కమిటీ సభ్యులు సురభాక ధనమ్మ,యనమనగండ్ల రవిబాబు,సూరబాక సర్వయ్య,శేరు వెంకటేశ్వర్లు,బచ్చుల బుజ్జమ్మ,బచ్చుల వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ కరపటి రంబాయమ్మ,సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్,భారత లక్ష్మి,బజ్జల వంశీకృష్ణ,ధరావత్ సరితతో పాటు కరపటి రాములు కుటుంబ సభ్యులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాడో కౌన్సిలర్ పై తీవ్ర విమర్శలు

**టి మీడియా , ఆగష్టు 24 , ఖమ్మం రూరల్ :**
ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ 6వ వార్డులో షాడో కౌన్సిలర్ మితిమీరిన జోక్యంపై స్థానికుల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.6వ వార్డు నుంచి అధికారికంగా ఎన్నికైన మహిళా ప్రతినిధికి బదులుగా, ఆమె కుటుంబ సభ్యులు లేదా అనుచరులు తామే కౌన్సిలర్లుగా చలామణి అవుతూ వార్డు వ్యవహారాల్లో తలదూర్చడంపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



### ప్రజాప్రతినిధి ఒకరు.. పాలన మరొకరు

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో 'షాడో' కౌన్సిలర్ వ్యవహారం ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఈ వార్డు నుంచి మహిళా అభ్యర్థి విజయం సాధించినప్పటికీ, వార్డులో అభివృద్ధి పనులు, ప్రజాసమస్యల పరిష్కారం, మరియు అధికారిక పర్యటనల్లో ఆమెకు బదులు ఆమె కుటుంబ సభ్యులు/అనధికార వ్యక్తులు (షాడో కౌన్సిలర్లు) సర్వాధికారాలు చెలాయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### స్థానికుల ప్రధాన విమర్శలు

### అధికారిక కార్యక్రమాల్లో జోక్యం:

మున్సిపల్ అధికారులు వార్డులో పర్యటించినప్పుడు లేదా సమీక్షలు నిర్వహించినప్పుడు ఎన్నికైన కౌన్సిలర్ కాకుండా, ఈ షాడో కౌన్సిలర్లే అధికారులతో కలిసి నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

### ప్రజాసమస్యల నిర్లక్ష్యం

వార్డులోని డ్రైనేజీ సమస్యలు, పారిశుధ్య లోపాలు, మరియు వీధి దీపాల వంటి మౌలిక సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వెళ్తే.. సదరు షాడో కౌన్సిలర్ల ప్రవర్తన బాధ్యతారహితంగా దురుసుగా ఉంటోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ అధికారుల ఉదాసీనతపై ఆగ్రహం:అధికార హోదా లేని వ్యక్తులు వార్డులో పెత్తనం చెలాయిస్తున్నా మరియు మున్సిపల్ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నా.. ఉన్నతాధికారులు కనీసం ప్రశ్నించకపోవడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటని స్థానిక కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపించిన మహిళా ప్రతినిధి స్వయంగా వార్డు సమస్యలపై దృష్టి పెట్టాలని, 'షాడో' సంస్కృతికి స్వస్తి పలికేలా ఉన్నతాధికారులు, కలెక్టర్ చర్యలు తీసుకోవాలని 6వ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి

⏭ ఏఎస్పీ, ఏపీవోలకు వినతిపత్రం




**టీ.మీడియా,ఆగస్టు24,చింతూరు:**
రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సోమవారం చింతూరు ఏఎస్పి బొడ్డు హేమంత్, ఐటిడిఏ ఏపీవో రామతులసికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాసినేని చంద్రశేఖర్ మాట్లాడుతూ మైనింగ్ మాఫియా ఆగడాలపై నిజాలు నిర్భయంగా రాసే జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని, విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండల విశాలాంధ్ర విలేఖరి గోవిందు పై దాడి ఘటనే దీనికి నిదర్శనమని అన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని, దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ అధ్యక్షుడు ఎండి షౌఖత్ అలీ, కార్యదర్శి నీలాపు రాజేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మసకపల్లి సత్తిబాబు, బెజ్జంకి శ్రీనివాసచారి, బెజ్జంకి ఈశ్వర చారి, యూనియన్ సభ్యులు బెజవాడ నాగేంద్ర కుమార్, బేడే సతీష్, షేక్ రియాజ్, కొడమంచిలి జీవన్ కుమార్, కాక సీతారామయ్య, షేక్ ఖాదర్, తమ్మినేడి రామారావు, గెడ్డం సురేష్ కుమార్ చౌదరి, రాజు, గెడ్డం వెంకటేశ్వర్లు, నెల్లూరి రమేష్, షేక్ బాష, మాడి ముత్యాలరావు, బొర్రా రామారావు, పిడియాల మోహనరావు, వెంకన్న పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన పన్నుల శాఖాధికారులు

⏭ రూ.50వేలు లంచం తీసుకుంటూ పట్టివేత

**టీ మీడియా,ఆగస్ట్24, నిర్మల్ :**
వ్యాపారి నుంచి లంచం తీసుకుంటూ ఇద్దరు పన్నుల శాఖాధికారులు ఏసీబీ కి పట్టుబడ్డారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం పన్నుల శాఖ నిర్మల్ సర్కిల్ కార్యాలయంలో ఫిర్యాదుదారుడు నుంచి రూ. 50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల ఎస్టీవో కొప్పెల గోదావరి, సీనియర్ అసిస్టెంట్



మంత్రి సాయికృష్ణను ఆదిలాబాద్ రేంజ్ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధిన ఆడిట్ లెక్కల వ్యవహారంలో అనుకూలంగా నివేదికను తయారు చేయాలని మంచిర్యాల పట్టణానికి చెందిన జువెల్లరి దుకాణపు యజమాని లక్కింశెట్టి వీర భాస్కర రావు ఎస్టీవో అధికారులను సంప్రదించాడు. దీంతో ఇద్దరు అధికారులు మొదల లక్ష రూపాయలు డిమాండ్ చేసి చివరకు రూ. 50వేలకు ఒప్పందం చేసుకున్నారు.అనంతరం ఫిర్యాదుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ముందస్తు వ్యూహం ప్రకారం సోమవారం ఇద్దరు అధికారులను పట్టుకున్నారు. అవినీతికి పాల్పడ్డ ఇద్దరిని కోర్టులో హాజరుపరిచామని వెల్లడించారు.

# షాదీఖానా అధ్యక్షుడిగా ఎండీ యాకూబ్ అలీ



⏭|ఎమ్మెల్యే సిఫార్సుతో నూతన కమిటీ నియామకం

**టీ మీడియా,ఆగస్ట్24,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లి షాదీఖానా నూతన కమిటీని సోమవారం ప్రకటించారు.వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సిఫార్సుతో షాదీఖానా కమిటీ అధ్యక్షుడిగా ఎండీ యాకూబ్ అలీ నియమితులయ్యారు.ఆయన నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు చేతుల మీదుగా అందజేశారు.నూతన కమిటీలో ఉపాధ్యక్షుడిగా షేక్ మజీద్ పాషా (షేర్),కార్యదర్శిగా ఎండీ సల్మా,సభ్యులుగా షేక్ యాకూబ్ పాషా,షేక్ ఖదీర్‌లను నియమించారు.అనంతరం నూతన కమిటీ నియామక పత్రాలను తహసీల్దార్,ఎంపీడీవోలకు అందజేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎండీ యాకూబ్ అలీకి,కమిటీ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.షాదీఖానా అభివృద్ధితో పాటు మైనారిటీ వర్గాల అవసరాలకు అనుగుణంగా కమిటీ పనిచేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు,సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ),మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,మాజీ మండల కో–ఆప్షన్ సభ్యుడు ఎండీ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో లో ఓటర్ల ఆందోళన

**టీ.మీడియా,ఆగస్టు24 ,చింతూరు :** చింతూరు మండలంలోని చట్టి గ్రామంలో ఎన్యూమరేషన్ ఫారం ఇవ్వని నిర్లక్ష్యంతో 321 మంది ఓట్లు పెండింగ్‌లోకి వెళ్లాయి.వివరాల్లోకి వెళితే చట్టి గ్రామపంచాయతీ 343వ బూత్‌లో బి యల్ ఓ ఫారం ఇవ్వకుండా నిర్లక్యం చేయడం వల్లే తాము ఓట్లు కోల్పోయామని స్థానికులు నిరసన తెలియజేశారు.ఊరుకోం ఊరుకోం ఓటు కోల్పోతే ఊరుకోం అంటూ నినాదాలు చేసారు.ఉద్యోగాలు, చదువులకోసం ఇతరప్రాంతాల్లోఉన్నవారికి ఇబ్బందుల పాలయ్యారు. బి ఎల్ ఓ స్థాయిలోనే ఫారం ఇచ్చి ఉంటే సమస్య ఉండేదికాదంటున్న ఓటరు ముక్తకంఠంతోనినాదించారు. పనిఒత్తిడితో కొంతమందికిఫారంఇవ్వలేకపోవడంజరిగిందన్నారు.తప్పు వివరాలు, చినిగిన ఫారాల వల్ల కూడా సమస్యలొచ్చాయన్న బి యల్ ఓ అన్నారు.2002 తర్వాత మ్యాపింగ్‌లో లేని కొందరి ఓట్లు పెండింగ్‌లోకి వచ్చాయన్న బి యల్ ఓ



తెలపగా,అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా పెండింగ్‌లో ఉండకూడదని స్థానికులు డిమాండ్ చేసారు. 343వబూత్‌లోఓటర్లవివరాలనుమరోసారిపరిశీలించాలని విజ్ఞప్తిచేసారు.ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి వస్తే ఉద్యమిస్తామని,అవసరమైతే ఎన్నికలనుబహిష్కరిస్తామని స్థానికుల హెచ్చరిక చేసారు.

# తల్లిదండ్రులను హత్య చేసిన నర్సు

⏭|సురేఖ కథ.. విషాదాంతం!

**టి మీడియా, ఆగస్టు 24 , వికారాబాద్ :** ప్రేమ, నమ్మకం.. చివరకు కన్నవారినే దూరం చేసిన ఓ యువతి జీవితం విషాదాంతమైంది. ప్రియుడి మోజులో పడి కన్న తల్లిదండ్రులకు సూది మందు ద్వారా విషమిచ్చి హత్య చేసిన నర్సు సురేఖ.. అదే సూది మందు తీసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం యాచారం గ్రామానికి చెందిన సురేఖ నర్సుగా పనిచేసేది. గతంలో తన తల్లిదండ్రులకు విషం కలిపిన సూది మందు ఇచ్చి హత్య చేసిన కేసులో ఆమె జైలుకు వెళ్లింది. ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చిన సురేఖ.. అప్పటి నుంచి సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటోంది.అయితే, తాజాగా హాస్టల్‌లో సురేఖ ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. తల్లిదండ్రుల ప్రాణాలు తీసిన అదే విధానంలో ఆమె తన జీవితాన్ని కూడా ముగించుకోవడం తీవ్ర విషాదాన్ని నింపింది.సురేఖ ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని సంగారెడ్డి పోలీసులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆమె ఆత్మహత్యకు



అసలు కారణాలు ఏమిటి? జైలు నుంచి బెయిల్‌పై వచ్చిన తర్వాత ఆమె మానసిక పరిస్థితి ఎలా ఉంది? అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.తల్లిదండ్రుల హత్య కేసులో జైలు శిక్ష అనుభవించి.. ఇటీవలే బయటకు వచ్చిన సురేఖ ఇలా తన జీవితాన్ని కూడా అర్థంతరంగా ముగించుకోవడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సురేఖ మృతికి సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# పరందుర్ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు రద్దు

⏭|చెన్నై ఎయిర్‌పోర్టులో 5వ టర్మినల్

⏭| సీఎం విజయ్

**టి మీడియా, ఆగస్టు 24 , చెన్నై:** పరందుర్ వద్ద నిర్మించాలనుకున్న గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను రద్దు చేస్తున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి సీ జోసెఫ్ విజయ్ తెలిపారు. ఇవాళ అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. సెక్షన్ 110 కింద ఆయన ప్రకటన చేస్తూ.. ప్రతిపాదిత విమానాశ్రయం కోసం కొత్త సైట్లను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే ఆ లొకేషన్‌ను ఫైనలైజ్ చేస్తామన్నారు. ఇక టెక్నిల్ ఫీజిబులిటీ గురించి నిపుణులుపరిశీలినచేయనున్నట్లు సీఎం విజయ్ చెప్పారు. గత డీఎంకే ప్రభుత్వాన్ని సీఎం విజయ్ తప్పుపట్టారు. ఎక్కువ సంఖ్యలో ప్రజలను తరలించే ప్రాంతాన్ని గత ప్రభుత్వం



విమానాశ్రయ ప్రాజెక్టు కోసం తీసుకున్నదని, దీంతో పాటు వ్యవసాయంపై కూడా ఆ ప్రాంతంలో తీవ్ర ప్రభావం పడనున్నదని ఆయన అన్నారు.పరందుర్ వద్ద విమానాశ్రయ నిర్మాణానికి వ్యతిరేకంగా ఉన్నట్లు సీఎం విజయ్ స్పష్టం చేశారు. మరో వైపు చెన్నై విమానాశ్రయాన్ని విస్తరించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నది. చెన్నై విమానాశ్రయంలో అయిదో టర్మినల్ నిర్మించనున్నట్లు సీఎం తెలిపారు. దీని వల్ల ఏడాదికి 2 కోట్ల మంది అదనంగా విదేశీ ప్రయాణం చేసే వీలు ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఏడాదికి సుమారు 3 కోట్ల మంది ప్రయాణికులు చెన్నై విమానాశ్రయం ద్వారా ప్రయాణిస్తుంటారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న మూడవ టర్మినల్ పూర్తి అయితే విమానాశ్రయ సామర్థ్యం పెరగనున్నది.

# ఇందిరమ్మ ఇంటితో సొంతింటి కల సాకారం

⏭|గృహప్రవేశానికి హాజరైన సింగరేణి సర్పంచ్

**టీ మీడియా,ఆగస్ట్24,సింగరేణి(కారేపల్లి):** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో నిరుపేదల సొంతింటి కల సాకారమవుతోందని సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) అన్నారు.సింగరేణి(కారేపల్లి) గ్రామపంచాయతీ పరిధిలో ఎలమకంటి లక్ష్మి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి సర్పంచ్ టోనీ హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇంటి యజమాని ఎలమకంటి లక్ష్మి మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు నిర్మించుకోవాలన్న తమ కుటుంబ కల ఇందిరమ్మ ఇంటి పథకంతో నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడానికి సహకరించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తమకు అండగా నిలిచి సహాయ సహకారాలు అందించిన సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ)కు ధన్యవాదాలు తెలిపారు.సర్పంచ్ టోనీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు సొంత గూడు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ



ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయతీలో అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాల

⏭| సందర్శించిన సిపిఎం బృందం

**టీ మీడియా ,ఆగస్టు 24, కూసుమంచి:** మండల కేంద్రం కూసుమంచి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాల ను సోమవారం సిపిఎం బృందం సందర్శించింది. తొలుత బృందం ఆసుపత్రిని సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. వైద్యురాలు లక్ష్మి లోహిత నుండి ఆసుపత్రిలోని సౌకర్యాలు, రోగుల నుండి ఎదురవుతున్న సమస్యలు, సీజనల్ వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయులు వీరస్వామి నీ కలిసి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పాఠశాలలోని సౌకర్యాలు, బిల్లుల చెల్లింపులు, వివిధ సమస్యల గురించి బృందం సభ్యులు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక హక్కులుగా ఉన్న విద్య వైద్య రంగాలకి సరిపడా నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని ఆరోపించారు. ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తూ, అన్ని రకాల సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్



చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు పౌష్టికరమైన మధ్యాహ్న భోజనం వడ్డించాలని, అలాగే పాఠశాలలోని భోజనం కి సంబంధించి పెరిగిన ధరలకు అనుగుణంగా, వర్కర్లకి సకాలంలో బిల్లులు చెల్లించాలని సిపిఎం బృందం సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ బృందం లో సిపిఎం జిల్లా పార్టీ నాయకులు మల్లెల సన్మతరావు, కూసుమంచి మండల సిపిఎం కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, నాయకులు ఎడవెల్లి రమణారెడ్డి శీలం గురుమూర్తి బిక్కసాని గంగాధర్ కరుణ బాబు గన్య నాయక్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి పట్టుబడ్డ ఇద్దరు ఉద్యోగులు

**టీ మీడియా,ఆగస్ట్24, యాదాద్రి,భువనగిరి :** అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. సోమవారం ఉదయం నిర్మల్ జిల్లాలో ఇద్దరు ఏసీబీకి పట్టుబడగా యాదాద్రి జిల్లా లో మరో ఇద్దరు లంచం తీసుకుంటూ పట్టు బడ్డారు.జిల్లాలోని ఆలేరు మండలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వేముగంటి పూర్ణచందర్ రావు , గ్రామ పాలనాధికారి షేక్ అహ్మద్ ఫిర్యాదుదారుడు నుంచి రూ.14 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు.భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన వ్యవహారంలో లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులకు ఫిర్యాదుచేశాడు. దీంతో ఏసీబీ అధికారుల



సూచన మేరకు ఫిర్యాదుదారుడు లంచం ఇస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.

# ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

⏭| కార్పొరేట్ల నిల్వలతో కృత్రిమ కొరత

⏭| మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆవుల అశోక్

**టీ మీడియా,ఆగస్ట్24,సింగరేణి(కారేపల్లి):** నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరిగిపోతూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థికభారం మోపుతున్నాయని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆవుల అశోక్ విమర్శించారు.ధరలను అదుపు చేయడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.కారేపల్లి––కామేపల్లి సంయుక్త మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం టేకులగూడెంలో రంగయ్య అధ్యక్షతన జరిగింది.సమావేశంలో ఆవుల అశోక్,ఖమ్మం డివిజన్ కార్యదర్శి టిర్ఘూన్సీ పాల్గొని మాట్లాడారు.వంటనూనెలు,చక్కెర,బియ్యం,పప్పులు,ఉప్పు,కూరగాయల ధరలు పెరగడంతో పేదల కుటుంబ బడ్జెట్ తలకిందులవుతోందన్నారు. వంటగ్యాస్‌తో పాటు ఇంధన ధరల భారం కూడా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.ధరల పెరుగుదలకు పంట




దిగుబడులు తగ్గడమే కారణమని చెప్పడం సరికాదన్నారు.డీమార్ట్,రిలయన్స్ వంటి కార్పొరేట్ సంస్థలు పెద్దఎత్తున ధాన్యాన్ని గిడ్డంగుల్లో నిల్వ ఉంచి మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయని ఆరోపించారు.ఇటువంటి నిల్వలపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిత్యావసరాల ధరలను నియంత్రించి సామాన్యులకు ఉపశమనం కల్పించాలని కోరారు.కారేపల్లి మండలంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని,పంటలను నష్టపరచడంతో పాటు ఇళ్లలోకి చొరబడుతున్నాయని పేర్కొన్నారు.కోతుల నియంత్రణకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసిన లబ్ధిదారులకు ఫైనల్ బిల్లులు పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గుగులోత్ తేజ నాయక్,మండల కార్యదర్శి గుమ్మడి సందీప్,సహాయ కార్యదర్శి రాకేష్,భాస్కరరావు,అనసూర్య,సరోజిని,పుల్లకాని సత్తిరెడ్డి,రావుల నాగేశ్వరరావు,రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంగా మున్సిపల్ ఉద్యోగులు

- టీజీఓ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు కృషితో జేఏసీ ఏర్పాటు
- మావి పదవులు కాదు.. బాధ్యతలు
- మున్సిపల్ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు జీ. శ్రీనివాస్ , కన్వీనర్ బుర్రి వెంకటేశ్వరరావు

**టీ మీడియా, ఆగస్టు 24, ఖమ్మం బ్యూరో:** మున్సిపాలిటీలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న శాశ్వత, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులతో సహా అందరం జేఏసీ ద్వారా ఒకే కుటుంబ సభ్యులమని మున్సిపల్ ఎంప్లాయిస్ జేఏసీ అధ్యక్షులు జీ. శ్రీనివాస్ , కన్వీనర్ బుర్రి వెంకటేశ్వరరావు అన్నారు. టీజీఓ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు కృషి జేఏసీ ఏర్పాటుకు మూలమని పేర్కొన్నారు. తమవి పదవులు కాదని, బాధ్యతలని స్పష్టం చేశారు. ఈ మేరకు వారు టీ మీడియాకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్ర: జేఏసీ ఏర్పాటు ఉద్దేశం ఏమిటి?

జ: మాకు సొంత ఉద్దేశాలు ఏమీ లేవు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులమంతా విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలు,



అధ్యక్షులు జీ శ్రీనివాస్ రావు

ఇబ్బందులు ఒకే రకంగా ఉన్నాయి. వాటి పరిష్కారానికి అవకాశాలు కూడా ఒకే చోట ఉన్నాయి. ఒకే విషయం కోసం వేర్వేరుగా వెళ్లడం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదు.



కన్వీనర్ బుర్రి వెంకటేశ్వర రావు

ఒకే చోట పనిచేస్తున్న మనం వేర్వేరుగా ఉండకూడదనే ఉద్దేశంతో ఒక్కటయ్యాం.

ప్ర: సహజంగానే సంఘాలు, జేఏసీలు ఉంటాయి కదా?

జ: వాస్తవం అదే. మా జేఏసీ అనేది సంఘాలకు అతీతమైనది. వేర్వేరు సంఘాల్లోని సభ్యులు ఇందులో ఉన్నారు. ఒకే చోట పనిచేసే వారందరం ఒకే కుటుంబం అనే విధానంతో జేఏసీ పనిచేస్తుంది. ఏదైనా సమస్య వస్తే కుటుంబ సభ్యుల మాదిరిగా చర్చించి నిర్ణయం తీసుకుని, మాకు మేమే అమలు చేసుకుంటాం.

ప్ర: జేఏసీ ఏర్పాటుకు ప్రేరణ ఎవరు?

జ: ప్రభుత్వ ఉద్యోగులకు అన్ని స్థాయిల్లో అండగా నిలుస్తూ, ఉద్యోగ సంఘాలు, ఉద్యోగుల మధ్య ఆత్మీయత, ఐక్యత పెంపొందించేందుకు కృషి చేస్తున్న టీజీఓ నాయకుడు ఏలూరి శ్రీనివాసరావు గారి ఆలోచన, కృషే మున్సిపల్ ఉద్యోగుల జేఏసీ ఏర్పాటుకు ప్రేరణ. రాష్ట్రంలో ఇప్పటికే వరంగల్‌లో కూడా ఇటువంటి జేఏసీ ఉంది.

ప్ర: ఖమ్మం జేఏసీలో ఎంతమంది ఉన్నారు? ఏయే విభాగాల వారు సభ్యులుగా ఉన్నారు?

జ: ఖమ్మంలో సుమారు 1,300 మంది ఉద్యోగులు, 16 విభాగాలకు చెందిన వారు జేఏసీలో ఉన్నారు. పారిశుద్ధ్య విభాగంలోని ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, కంప్యూటర్ ఆపరేటర్లతో సహా అందరూ సభ్యులుగా ఉన్నారు. అందరి సమస్యల విషయంలో జేఏసీ స్పందిస్తుంది. అయితే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ఇబ్బందులు తెచ్చుకునే లేదా ఇతరులకు ఇబ్బందులు కలిగించే వారిని వెనకేసుకురాము. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలకే మా స్పందన పరిమితం.

ఉదాహరణకు: రాజకీయ లేదా వ్యక్తిగత స్వార్థంతో జరిగే బదిలీలు, చర్యలు, ఆధారాలు లేని అసత్య ఆరోపణలు, ఉద్యోగ భద్రత, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలపై జేఏసీ స్పందిస్తుంది.

ప్ర: జేఏసీ నాయకత్వంలో ఉన్న వారిని కొందరు వ్యక్తిగతంగా టార్గెట్ చేసే అవకాశం ఉందా?

జ: ముందే చెప్పినట్లుగా కుటుంబ సభ్యులను ఒక్కతాటిపై నిలిపే పెద్దలకు కొన్ని కారణరహిత ఇబ్బందులు ఇంటి నుంచి, బయట నుంచి రావడం సహజం. ఈ క్రమంలో ఈర్ష్య భావంతో మా జేఏసీ కుటుంబ సభ్యులను, నాయకత్వ బాధ్యతల్లో ఉన్న వారిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసే ప్రయత్నాలు ఉండవచ్చు. అవి ఇప్పటికే మొదలైనట్లు కనిపిస్తోంది.

అయితే వాటికి మేము భయపడం. మా కుటుంబంలో చీలిక రానివ్వం. మా కార్యక్రమాల ద్వారానే అన్నింటికీ సమాధానం చెబుతాం. మావి పదవులు కాదు.. బాధ్యతలు మాత్రమే.

# భజనలతో మారుమోగిన కొండలయ్య గుట్ట

- శ్రావణ శోభతో పునీతమైన క్షేత్రం

**టీ మీడియా,ఆగస్ట్24, వనపర్తి:** జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న పెద్దమందడి మండలం జగత్ పల్లి కొండలయ్య గుట్ట శ్రావణ రెండో శనివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భజన కీర్తనలతో, భక్తుల జయజయధ్వానాలతో గుట్ట మారుమోగింది. రెండున్నర దశాబ్దాల తర్వాత కొండలయ్య గుట్టకు పూర్వ వైభవం రావడంతో భక్తులు పులకించిపోయారు. శ్రీ విశ్వకర్మ గాయత్రి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటి వసతి, అన్నదానం ఏర్పాటు చేశారు.అచ్యుతాపురం,రాజపేటకు చెందిన భజన భక్త బృందం గుట్టపైకి చేరుకొని భక్తి గీతాలు ఆలపించడంతో ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. మహిళలు బొడ్డెమ్మలు వేస్తూ భక్తి గీతాలు ఆలపించారు. వందలాది మంది భక్తులు బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు. జగత్ పల్లి, అచ్యుతాపురం, రాజనగరం, నాగవరం, రాజపేట గ్రామాల భక్తులు ఈ ఏర్పాట్ల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విశ్వకర్మ గాయత్రి ఆశ్రమ నిర్వాహకులకు





ప్రత్యేక అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో శ్రీ విశ్వకర్మ గాయత్రి ఆశ్రమ ట్రస్ట్ నిర్వాహకులు అరుణ్ కుమార్ స్వామి, సర్పంచ్ పెంటన్న యాదవ్, మాజీ సర్పంచ్ లు నిరంజన్ గౌడ్, మోహన్ కుమార్ యాదవ్, మాజీ గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు పెండెం కురుమూర్తి యాదవ్, విశ్రాంత ఎంపీడీవో రవీంద్రబాబు, విశ్రాంత ఉపాధ్యాయులు బూరుగుపల్లి శేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బుచ్చన్న నాయుడు, రవీందర్ యాదవ్, సుధాకర్ యాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండు లో సిసి బెడ్ నిర్మానానికి శ్రీకారం



**టీ మీడియా, ఆగస్టు 24 ,పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని ప్రధాన బస్టాండు ఆవరణలో చేపడుతున్న సీసీ బెడ్ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండు ఆవరణలో ఎత్తుపల్లాలు గుంతల కారణంగా వర్షాకాలంలో నీరు నిలిచిపోయి ప్రయాణికులు బస్సు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు పట్టణ ప్రజల ప్రయాణికుల కష్టాలను స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా రూ 39 లక్షల 67 వేలతో సీసీ బెడ్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు ఈ నిర్మాణ పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలకు తావు లేకుండా నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని కాంట్రాక్టర్లకు అధికారులకు సూచించారు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదినిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లరెడ్డి వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి స్థానిక కౌన్సిలర్లు పర్వీన్ షకీల్ జములమ్మ శివసాయి భాగ్యలక్ష్మి శివ వనపర్తి డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ డిప్యూటీ ఇంజనీర్ జంగయ్య ఏఈ సంపత్ కుమార్ కాంట్రాక్టర్ కృష్ణ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొంతం దయాకర్ రెడ్డి మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# రూ.120 కోట్లతో గుడి బాట

- 100కి పైగా పుణ్యక్షేత్రాలకు ౧ రహదారి సౌకర్యం

**టి మీడియా, ఆగస్టు 24 , అమరావతి బ్యూరో :** గ్రామీణ ప్రాంతాల్లోని పుణ్యక్షేత్రాలకు రాకపోకలు సులభతరం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'గుడిబాట' కార్యక్రమం వేగంగా అమలవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 100కు పైగా దేవాలయాలను 205 కిలోమీటర్ల మేర రహదారులను అనుసంధానం చేసే బృహత్తర ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవతో రహదారుల పనులు వేగంగా సాగుతున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వీబీ జీరామ్‌జీ, సాస్కి నిధుల ద్వారా ఈ రోడ్లను అభివృద్ధి చేస్తున్నారు.

రూ.120 కోట్లతో 26 రహదారుల నిర్మాణం పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నా, రహదారి సౌకర్యం మెరుగుపడడం లేదన్న విషయం క్షేత్రస్థాయి పర్యటనల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. దీంతో మారుమూల ప్రాంతాల్లోని ఆలయాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా 'గుడిబాట' కార్యక్రమాన్ని ప్రారంభించారు. రూ.120 కోట్ల వ్యయంతో చేపట్టిన 26 రహదారుల నిర్మాణం పూర్తై ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మరో 40 శాతం పనులు తుది దశకు చేరుకున్నాయి.



డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభం అహోబిలంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి క్షేత్రం, మదనపల్లె నియోజకవర్గంలోని గట్టు వెంకటరమణస్వామి ఆలయం, మారుమూల ప్రాంతంలోని దేవరాయ నల్లగంగమ్మ ఆలయం, మర్రిపూడి సమీపంలోని పుడియగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఘాట్ రోడ్డు, సత్యవేడు నియోజకవర్గంలోని సింగిరికోన, సోమేశ్వరం-- తలుపులమ్మలోవ మార్గం, ఐఎస్ జగన్నాథపురం ఘాట్ రోడ్ల నిర్మాణం పూర్తయింది. వీటిని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.

పనుల్లో నాణ్యత ప్రమాణాల పాటించాలి ఇక సాస్కి నిధులతో కోనసీమ జిల్లాలోని తిరుమల వాడపల్లి కరకట్ట మార్గం, రూ.3 కోట్లతో అర్ధగిరి ఆంజనేయస్వామి ఆలయ రహదారి, నిడదవోలులో ఆంజనేయస్వామి ఆలయ మార్గం, పూతలపట్టు నియోజకవర్గంలోని తోటవారిపల్లి మల్లేశ్వరస్వామి ఆలయ రహదారి పనులు పురోగతిలో ఉన్నాయి. శ్రీసత్యసాయి జిల్లాకు కేటాయించిన దాదాపు 72 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం వివిధ దశల్లో సాగుతోంది.పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. రహదారుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించినట్లు ఆయన కార్యాలయం ఆదివారం వెల్లడించింది.

# కాలనీ కి సర్వీస్ రోడ్డుకై కలెక్టర్ కు వినతి పత్రం




**టీ మీడియా, ఆగస్టు 24 పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ పరిధిలోని ఎన్ హెచ్ 44 బై పాస్ రోడ్డు పక్కన ఉన్న డబుల్ బెడ్రూం కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి వినతి పత్రం అందజేశారు డబుల్ బెడ్రూం కాలనీ నుండి పెబ్బేరు పట్టణ కేంద్రానికి నిత్యము పలు చిన్న పెద్ద అవసరాలకు వెళ్ళాలని వృద్ధులు వికలాంగులు ఎప్పుడు రద్దీగా వుండే బై పాస్ రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలకు గురి అవుతున్నారని కాలనీ వాసుల శ్రేయస్సు కై త్వరగా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

# ఏ ఆడబిడ్డకు ఇంతటి కష్టం రాకూడదు

- సౌజన్య మరణ వాంగ్మూలం చదివితే కన్నీళ్లు ఆగవు..

**టి మీడియా, ఆగస్టు 24 , అమరావతి బ్యూరో :** తాను ఎవరినీ బెదిరించలేదని పోలీసులకు చెబుతున్నాడు కాకినాడకు సాదిక్. అయితే సాదిక్ తనను ఎలా హింసించాడో, ఎంత నరకం చూపించాడో తన ఐదు పేజీల సూసైడ్ లెటర్‌లో వివరించింది నూకరాజు కుమార్తె సౌజన్య. ప్రస్తుతం ఈ కేసులో ఈ లెటరే కీలకంగా మారింది. ఆత్మహత్యకు ముందు సౌజన్య రాసిన ఈ లేఖలో.. కుటుంబంలో జరుగుతున్న పరిణామాలు, తనకు ఎదురైన వేధింపులు, బెదిరింపుల గురించి ప్రస్తావించింది. తనకు భర్తతో ఉన్న వ్యక్తిగత సమస్యను అడ్డం పెట్టుకుని దగ్గర అయ్యాడని, సపోర్ట్ ఇస్తానంటూ ప్రైవేట్ విషయాలు తెలుసుకుని బ్లాక్ మెయిల్ చేశాడని లేఖలో తెలిపారు సౌజన్య. తాను ఎదిరించిన ప్రతీసారి, తీవ్రంగా కొట్టాడని, ఆ వేధింపులు తట్టుకోలేక చచ్చిపోదాం అనుకున్నా కూడా కుమారుడి కోసమే బతికానని చెప్పారు.

తన భర్తకు ప్రమాదకర రసాయనం ఇచ్చి సాదిక్ చంపేశాడని లేఖలో చెప్పారు సౌజన్య. అతడి కారణంగా తాను నరకం ప్రత్యక్షంగా చూశానని, ప్రతి విషయంలోనూ కంట్రోల్ చేశాడని చెప్పారు. సాదిక్ ప్రవర్తనపై అతడి కుటుంబానికి ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు సౌజన్య.తమ కుటుంబానికి సంబంధించిన బ్యాక్ వివరాలు, ఆస్తి డాక్యుమెంట్స్ కూడా సాదిక తన కంట్రోల్‌లో ఉంచుకున్నాడని చెప్పారు. తనకు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పరిచాయలు ఉన్నాయని, అతడిపై ఫిర్యాదు చేస్తే తన కొడుకుని చంపేస్తాని తీవ్రంగా బెదిరించాడని చెప్పారు. తనను ఇస్లాంలోకి మారమని బలవంతం పెట్టాడని, తన మాట వినకపోతే మరింత టార్చర్ చూపుతానని చెప్పాడని లేఖలో చెప్పారు సౌజన్య.చిన్నప్పటినుంచి దెబ్బ తినడం తెలియని తాను..సాదిక్ చేతిలో ఎంతో క్షోభ అనుభవించాని లేఖలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు సౌజన్య. తనలా మరొకరు అటువంటి వాడి బారిన పడకూడదని లేఖలో చెప్పారు సౌజన్య. ఇలాంటి నీచమైన వ్యక్తి వల్ల ఇతర ముస్లింలు కూడా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ఇలా ప్రతి అక్షరంలోనూ సాదిక్ తనను ఎంతగా క్షోభ పెట్టాడో ఆవేదన వ్యక్తం చేశారు సౌజన్య.

చిన్నప్పటి నుంచే ఒకరి దగ్గర మాట పడకూడదు, ఎవరి దగ్గరా ఏదీ చెప్పించుకోకూడదని నాకు నేనే గీత గీసుకుని, బాగా చదువుకుని అన్ని రంగాల్లో ముందుండేలా స్వయంగా అన్నీ నేర్చుకునేదాన్ని. నా తండ్రిగారు ఎంతో మంచి పేరు, మర్యాదలు కలిగిన వ్యక్తి.